BHARATH SAMACHAR DIGITAL

13, సెప్టెంబర్ 2026, ఆదివారం

భారత్ సమాచార్

పటాన్చెరులో నేషనల్ లెవల్ కరాటే, కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్ పోటీలు



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: పటాన్చెరులో కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక ప్రథమ జాతీయస్థాయి ఓపెన్ కరాటే, కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్ పోటీలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 2 వేల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు ప్రతిభను చాటుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

© 2026 Bharath Samachar